సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
ఆదివారం 24 మార్చి 2024
పేజీలు : 8

## వేసవి కాలంలో ప్రజలకు నీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకోవాలి



### ఎంఎంసి కమిషనర్ చంద్రశేఖర్ గుప్తా

బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 23): వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రానున్న రోజులలో నీటి కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మీర్పేట్ కమిషనర్ చంద్రశేఖర్ గుప్త అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టు కొని ప్రజలకు నీటి కష్టాలు రాకుండా చర్యల మిగతా 2లో

### చేవెళ్ల ఎంపిగా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను

# అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

▶▶ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి ▶▶ మాజీ మంత్రి,ఎమ్మెల్యే పి.సభితా ఇంద్రారెడ్డి




పరిగి రూరల్, మేజర్‌న్యూస్ మార్చి (23):చేవెళ్ల ఎంపిగా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యాధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి పి.సభితా ఇంద్రారెడ్డి కోరారు.శనివారం పరిగి పట్టణంలోని ఎస్ గార్డెన్‌లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అధ్యక్షతన పరిగి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండూ నెలల్లోనే ప్రజలకు అభివృద్ధి పథకాలు అందించడంలో విఫలమైందని ఆమె ఆరోఎంచారు.బీఆర్ఎస్ హాయంలోనే పేద ప్రజలకు న్యాయం జరిగిందన్నారు.కావున ప్రజ లు అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పు పార్ల మెంట్ ఎన్నికల్లో జరగకుండా బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కా సాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిం చాల న్నారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లా డు తూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికా రంలో ఉన్న పుడు రాష్ట్రం ఎంతో సస్య శ్యామ లంగా ఉం దేద ని, రైతులు ఎంతో ఆనందంగా ఉండేవారని తెలిపారు. మిగతా 3లో

### పదవ తరగతి పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

వికారాబాద్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి23):పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం ఆయన వికారాబాద్ పట్టణ కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పదవ తరగతి పరీక్షలు ఎలాంటి పొరపాట్లకు తావునీయకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.పరీక్ష కేంద్రంలోని ఆయా గదులలో తిరుగుతూ, పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా గమనించారు.పరీక్ష గదులను పరిశీలించి, పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతంపై ఆరా తీశారు. మిగతా 3లో



# ఆడపిల్లను చదివిద్దాం.. రక్షిద్దాం

### ఎంపీడీవో ఫారుక్ హుస్సేన్, సిడిపిఓ రోజా




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 23 )ఆడపిల్లను చదివించి అన్ని రంగాలలో ప్రోత్సహించిననాడే మనిషి జన్మ స్వార్ధక తమ వుతుం దని.. మహిళలు అన్ని రంగా లలో రాణించాలని ఎంపీ డీవో ఫారుకు హుస్సేన్ అంగన్వాడి సిడిపిఓ రోజా అన్నారు. శనివారం పట్టణం లోని మానస గార్డెన్‌లో అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోషణ పక్షం వేడుకలను ఆమనగల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సమాజంలో అసమానతలు లేకుండా చూడాలని ఆడపిల్లను రక్షించి చదివించాలని కోరారు. మిగతా 2లో



## నేడు మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నా హక సమావేశం



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 23): 24న మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నావాక సమావేశానికి కార్యకర్తలు రండి కదలిరండి అని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. నేడు అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ సన్నాహక సమావేశంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు మాజీ శాసనసభ్యులు రంగారెడ్డి జిల్లాలోని సీనియర్ భారత రాష్ట్ర సమితి నాయకుల ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. మీర్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ ఎస్ వై ఆర్ గార్డెన్ లో బి ఆర్ ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యక్రమానికి హాజరుకావాలని ఎం ఎం సి బి ఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ జడ్పిటిసి, ఎంపీటీసీలు మున్సిపల్ కార్పొరేటర్లు కౌన్సిలర్లు సొసైటీ చైర్మన్లు,వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు మాజీ మార్కెట్ చైర్మన్ లు మాజీ వైస్ చైర్మన్ లు మాజీ డైరెక్టర్లు మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచులు మాజీ వార్డ్ నెంబర్లు ఫ్లోర్ లీడర్లు కో ఆప్షన్ సభ్యులు కంటెస్టెడ్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు యువజన విభాగం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జిల్లా పార్టీ అధ్యక్షులు పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీ పరిశీలకులు జిల్లా పార్టీ శ్రేణులు కార్యక్రమానికి హాజరవుతారన్నారు. కదం కదం కదుపుదాం... కాసాని గెలుపుకు బాటలు వేద్దాం సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

## 125 మంది అనాధల ఆకలి తీర్చిన మర్రి శశాంక్ రెడ్డి

**- మనం మాత్రమే సంతోషంగా ఉంటే చాలదు... -మన చుట్టూ ఉన్నవాళ్లు కూడా సంతోషంగా ఉండాలిఅబ్యుకస్ సి ఓ ఓ మర్రి శశాంక్ రెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 23): మాతృదేవోభవఆశ్రమంలో అనాధల ఆకలి తీర్చి,మనం మాత్రమే సంతోషంగా ఉంటే చాలదని మన చుట్టూ ఉన్నవారు కూడా సంతోషంగా ఉండాలని అబ్యుకస్ సి ఓ ఓ మర్రి శశాంక్ రెడ్డి అన్నారు. బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్ గుల్ లో ఉన్న మాతృదేవోభవ అనాథ ఆశ్రమం లో 125 మంది అనాథలు దివ్యాంగుల మధ్య అభ్యుకాస్ సీ ఓ ఓ మర్రి శశాంక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం శశాంక్ రెడ్డి మాట్లాడుతూ... తన పుట్టినరోజు వేడుకలు తన స్నేహితుల మధ్య కుటుంబ సభ్యుల మధ్య చేసుకునే అవకాశం నాకు ఉన్నా కూడా మానవతా దృక్పథంతో దిక్కు మొక్కు లేని అనాధలే తన కుటుంబం గా భావించి వారి ఆకలి తీర్చిన ఆనందం అంతా ఇంతా కాదు అని ఆయన అన్నారు. మాతృదేవోభవ అనాథ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టుగిరి కి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ సహస్ర లింగేశ్వర స్వామికి అభిషేకం జరిపించారు. అనాథలకు కొత్త బట్టలు పంపిణీ చేసి వారి మధ్య కేక్ కట్ చేసి తన పుట్టినరోజు వేడుకలు ఎంతో ఘనంగా అనాథల మధ్య చేసుకున్నారు. శశాంక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 125 మంది అనాథల ఆకలి తీర్చిన ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలను ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరితెలిపారు.

## వేసవి కాలంలో ప్రజలకు నీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** చర్యలు తీసుకోవాలని హెచ్ ఎం డబ్ల్యూ, ఎస్ ఎస్ బి అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. అదేవిధంగా వాటర్ మెన్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గ దీప్ లాల్ చౌహన్ తో పాటు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమావేశం మందిరంలో రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ అధికారులు కమిషనర్ చంద్రశేఖర్ గుప్తా, డి ఈ గోపీనాథ్, ఏఈఈ శ్రీనివాసులు మహిపాల్ వాటర్ వర్క్స్ ఏఈఈ వివేక్ తదితరులుపాల్గొన్నారు.

## ఆడపిల్లను చదివిద్దాం.. రక్షిద్దాం





**మొదటిపేజీ తరువాయి...** స్త్రీ లేనిదే సృష్టికి మూలం లేదని అందుకే మహిళలను గౌరవించాలన్నారు. మహిళలు అర్ధరాత్రి వేళ ఒంటరిగా బయటికి వెళ్లిన నాడే మనకు నిజమైన స్వాతంత్రం లభించినట్టు అని మహాత్మా గాంధీ ఆ రోజే చెప్పారని గుర్తు చేశారు. అలాంటి భారతదేశంలో స్త్రీ కున్న సాంస్కృతి సాంప్రదాయాలను మనమందరం గౌరవించాలని కోరారు. పోషణ పక్షం కార్యక్రమాన్ని ఉద్దేశించి చిరుధాన్యాలు జొన్నలు, సజ్జలు, రాగులు, పెసర్లు, మినుములు, అవిసెలు, కొర్రలు, సమతుల ఆహారం గురించి వివరించారు. అనంతరం ఓటరు నమోదుపై ఓటు హక్కు పై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజల ఆర్గనైజర్స్, డిసిపిసి స్టాఫ్, వైద్యాధికారిని విజయ, కస్తూర్బా గాంధీ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు మహిళలు పాల్గొన్నారు.

## ఈనెల 25, 26, 27, తేదీలలో 98వ సనాతన వేదాంత జ్ఞాన సభలు



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 23): ఈ నెల 25, 26,27వ తేదీలలో 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు హైదరాబాద్ మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం ఆర్సిఐ రోడ్డులోని మంచి స్కూల్ పక్కన ఉన్న ఎస్ పి ఆర్ శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ లో జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ మలయాళం స్వాముల వారి భక్త బృందం సంయుక్తంగా నిర్వహించే ఈ సభలో వివిధ ప్రాంతాల నుండి పీఠాధిపతులు మఠాధిపతులు స్వామీజీలు మాతాజీలు 100కు పైగా ఒకే వేదికపై పాల్గొని వారి అమూల్యమైన ప్రవచనాలు అందిస్తారని మీడియా సమావేశంలో సనాతన వేదాంత జ్ఞాన సభల పీర్ధాదిపతుల అదేశాల మేరకు అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్తా తెలిపారు. 1926 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు 97 సనాతన వేదాంత జ్ఞాన సభలు గురుదేవుల అనుగ్రహంతో జరిగాయని నూతనంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బాలాపూర్ మండలంలో జరగడం ఇదే మొదటిసారి అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో పూజ్యశ్రీ శ్రీశ్రీ పరిపూర్ణానందగిరి స్వాములు శ్రీ వ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతులు, పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజ్యశ్రీ అనంగానందగిరి స్వాములు, చైర్మన్ రెడ్డి శెట్టి చంద్రశేఖర రావు మీడియా కమిటీ చైర్మన్ దోరటి ఆనంద్ గుప్తా, మీడియా కోఆర్డినేటర్ వెంకటేష్, కటకం శివకుమార్ లింగా ప్రకాష్ గుప్తా, కోకళ్ళ సత్యం గుప్తా,చింతల ఘాట్ రామ్ గుప్తా,పసునూరి పురుషోత్తం చారి తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 23) : వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఆంజనేయులును శనివారం నియమించారు. అత్తాపూర్లోని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. వడ్డెరుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని వివరించారు.



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 23) : భగత్సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిభిరాన్ని భగత్సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదర్షాకోట్ కపిలానగర్ కాలనీలో నిర్వహించారు. ఈ రక్తదాన శిభిరంలో హరీష్, నాని, గౌతం, గోపాల్, రమేష్బాబు, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని రక్తదానం చేశారు.

## ఉరి వేసుకొని మహిళ మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్23):ఉరివేసుకొని మహిళ మృతి చెందిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్, జల్ పల్లి గ్రామం, బాబా నగర్ కు చెందిన ఓమర్ అలీ సంవత్సరం క్రితం అతని బంధువు ఉమేనా బేగం కుటుంబం, ఇతరులతో కలిసి అస్సాం రాష్ట్రం నుండి తమ మనుగడ కోసం హైదరాబాద్ వలస వచ్చారు. ఈనెల 22న సుమారు 7:30 గంటలకు అతను తన బంధువు ఉమేనా బేగం,ఆమె భర్త హర్షిత్ అలీ కి కాల్ చేశాడు. ఉమేనా బేగం బాత్రూం పై కప్పుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపాడు. ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 14 వ వార్డులో హోలీ పండుగను పురస్కరించుకొని పీరంచెరువు ప్రాంతంలో కార్పొరేటర్ ప్రతినిధి ఖాజా సిబ్బందితో చర్చించి క్లీన్ చేయించారు.

## చేవెళ్ల ఎంపిగా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యాధిక మెజార్టీతో గెలిపించాలి

మొదటిపేజీ తరువాయి...

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు తాగు,సాగు నీరు లేకుండా తెలంగాణ మొత్తం అలమటిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాటలు ఏమీ కూడా రైతులకు ఉపయోగకరంగా లేవని, ఇప్పటివరకు రైతుబంధు లేదు రుణమాఫీ చేస్తామని ఇప్పటివరకు ఏది కూడా చేయని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆయన మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సురభివాణి దేవి, రాజేంద్రనగర్, చేవెళ్ల ఎమ్మెల్యేలు టి.ప్రకాష్ గౌడ్,కాలె యాదయ్య,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్,బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## వడ్డీ కట్టలేదని.. వ్యక్తిని చితకబాదిన వైనం

- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు
- దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన పోలీసులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి22):వడ్డీ డబ్బుల కోసం ఓ వ్యక్తి బాధితున్ని చితకబాదిన సంఘటన తాండూర్ పట్టణంలో చోటుచేసుకుంది. బాధితున్ని డబ్బుల కోసం రవి అనే వ్యక్తి దారుణంగా కొట్టే వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించగా తాండూరు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్లగా...తాండూరు పట్టణం రాజీవ్ కాలనీకి చెందిన బాలయ్య ఆటో డ్రైవర్, తాండూరు పట్టణం గాంధీనగర్ కు చెందిన మ్యాదరి రవి అనే వ్యక్తి వద్ద గత మూడు నెలల క్రితం 5 వేల రూపాయలు అప్పు తీసుకున్నాడు. దీనికి నెలకు రూ.500ల వడ్డీ కావడంతో మూడు నెలలకు 6,500 రూపాయలు అయ్యింది.తీసుకున్న అప్పు డబ్బు, వడ్డీ ఇవ్వడం లేదని శుక్రవారం రవి బాలయ్యను ఇంటికి పిలిపించుకుని చితక బాదాడు. ఈ దాడిని వీడియో తీయించాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది,అనంతరం బాధితుడు పట్టణ పోలీసులను ఆశ్రయించి జరిగిన సంఘటనపైన ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు టౌన్ సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## మల్లారెడ్డి హాస్టళ్లలో హ్యూమన్ రైట్స్ తనిఖీలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 23) :గత కొన్ని రోజుల క్రితం మాజీ మంత్రి, ప్రస్తుత మేడ్చల్ నియోకవర్గ ఎమ్మెల్యే మల్లారెడ్డికి చెందిన మైసమ్మగూడ పరిధిలో ఉన్న కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని, విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో గతంలో పురుగులు వస్తున్న విషయంపై సోషల్ మీడియాతో పాటు పలు మీడియా ఛానెళ్లలో వచ్చిన వార్తలను దృష్టిలో ఉంచుకొని సమైఖ్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ కమిటీ, మేడ్చల్ జిల్లా కమిటీ అధ్వర్యంలో శనివారం సదరు హాస్టల్లో, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న ఆహారంపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సంస్థ జాతీయ చైర్మన్ సాయి కుమార్ గౌడ్, జాతీయ ఈసీ సభ్యుడు వినయ్ కుమార్ గౌడ్, జాతీయ కార్యదర్శి వీరేశం, మేడ్చల్ జిల్లా చైర్మన్ శివ చరణ్ సింగ్(అడ్వకేట్), జిల్లా వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్, మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

# రాజ్యాంగ రక్షణ యాత్ర జయప్రదం చేయండి

**జాతీయ మాల మహానాడు**
**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్**



ఘట్కేసర్ మేజర్ న్యూస్ మార్చి, 23 రాజ్యాంగాన్ని మార్చాలనే శక్తులను నిర్వీర్యం చేసేందుకే రాజ్యాంగ రక్షణ యాత్ర చేపట్టనున్నట్లు జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పేర్కొన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎఫ్ సి కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిల్లి సుధాకర్ మాట్లాడుతూ మహనీయుల జయంతి మాసోత్సవంలో భాగంగా వచ్చేనెల( ఏప్రిల్) 2 నుండి ఉమ్మడి పది జిల్లాల్లోని 28 జిల్లాల్లో ఎనిమిది రోజుల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని ఏప్రిల్ 8న హైదరాబాదులో రాజ్యాంగ రక్షణ ముగింపు ఉంటుందని తెలిపారు. మనువాద వారాసులను తరిమి కొట్టడానికి బుద్ధి జీవులు ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రావడంలో మాలల శ్రమకు తగిన ప్రాధాన్యత ప్రభుత్వంలో ఇవ్వాలని ఆయన కోరారు.

ఈ సమావేశం లో జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు,పొలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదండపురం సత్యనారాయణ, మేడి అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిప్పల నర్సింగ రావు, రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాఖం శ్రీరాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకట స్వామీ, రాష్ట్ర జై భీమ్ సైనిక్ దళ్ కన్వీనర్ ఆసాది పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి నాయకోటి రవికాంత్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం మహేష్, వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, మండల అధ్యక్షులు గనుమల మల్లేష్, ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి, దమ్మైగూడ మున్సిపల్ అధ్యక్షుడు పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 93వ వర్ధంతి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 23) :
స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం తూంకుంట మున్సిపల్ పరిధి దేవరయాంజాల్‌లోని మున్సిపల్ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పెండం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పలువురు నాయకులు హాజరై స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తూంకుం ట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు శంకర్ గౌడ్, మురళి గౌడ్, ధర్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజు, శ్రీనివాస్, యాద గిరి, నరేందర్ రెడ్డి, సాయి మనీష్,మని తేజ తదితరులు పాల్గొన్నారు.

**పదవ తరగతి పరీక్షలు**

## పకడ్బందీగా నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి...

విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీలు చేసిన మీదట పరీక్ష కేంద్రంలోనికి అనుమతిం చాలని తెలిపారు. పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, తు.చ తప్పకుం డా నిబంధనలు అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని ఆయన సూచించారు. పాఠశాల ఆవరణలో అంగవైకల్యం కలిగిన విద్యార్థి పరీక్షను సహాయకుడి ( స్క్రైబర్)తో రాయిస్తున్న విధానాన్ని కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించి సహాయకుడి విద్యార్హత గురించి అడిగి తెలుసుకున్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే తమ లక్ష్యం

- అరుంధతి పాఠశాల కరెస్పాండెంట్ దశరథ
- కీసరలో వైభవంగా అరుంధతి, విశ్వభారతి గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అయోధ్య రామమందిర్ నృత్యప్రదర్శన



కీసర,మేజర్ న్యూస్:చిన్ననాటి నుండే విద్యార్థులకు సరైన లక్ష్యం, క్రమశిక్షణలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు కీసర అరుంధతి, విశ్వభారతి పాఠశాలల కారెస్పాండెంట్ దశరథ పేర్కొన్నారు. శనివారం కీసర పి ఎన్. ఆర్ కన్వెన్షన్ హాల్లో కీసర అరుంధతి విద్యాలయం, తుర్కపల్లి, చీకటి మామిడి విశ్వభారతి గ్లోబల్ స్కూల్స్ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అరుంధతి విద్యాలయాల చైర్మన్ దశరథ గౌడ్ కౌసల్య దంపతులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కీసర పాఠశాల ప్రిన్సిపల్ ప్రసన్న పాఠశాలల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వైభవంగా తమ విన్యాసాలను ప్రదర్శించి పలువురి అభినందనలు పొందారు. నృత్యాల్లో అయోధ్య... రామాయణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఉపాధ్యాయులను మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బోగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరుంధతి విద్యాలయ గ్రూప్స్ చైర్మన్ దశరథ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారన్నారు. ఎంపీటీసీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు తల్లిదం డ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక



ఉండాలన్నారు. విద్యార్థులకు చదువులతో పాటు సంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ప్రోత్సహించడం అభినందనీ యమన్నారు. రాబోవు కాలంలో విద్యార్థులు మంచి నైపుణ్యాన్ని సంపాదించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్స్ సంధిలా రాజు గౌడ్, రేణుక ఉపాధ్యాయులు, కిరణ్, బాలకృష్ణ, శైలజ, సంతోషి, రాధా, రాజేశ్వరి, లావణ్య, బిందు, కృష్ణవేణి, రజిని, అక్రమ్, దుర్గ, రామ తులసి, ఝాన్సీ, వర్షిని, వీణ, మౌనిక, సునంద, భవాని, ఉజ్వల, లావణ్య, స్వాతి, పరమేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు





# అత్యంత వైభోపేతంగా శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి తిరుకళ్యాణోత్సవం





## కళ్యాణంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి23): తుక్కుగూడ మున్సిపాలిటీ శ్రీనగర్ ఫ్యాబ్ సీటిలో కొలువైన శ్రీ అదిలక్ష్మి అలివేలు మంగా సమేత శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి వార్షిక తిరుకళ్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి ఎదురు కొలు, తిరుకళ్యాణం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అత్యంత వైభంగా నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని మొక్కులు తిర్చుకున్ని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.సాంస్కృతి కార్యక్రమాలలు కూచిపూడి,భరతనాట్యం, భజనలు చేస్తూ భక్తులను అలరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు , తూళ్ల విజయేందర్‌గౌడ్, వినేయేందర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్,ఛైర్మన్ మధుమోహన్, కౌన్సిలర్లు బాకీ విలాస్ బోద యాదగిరిరెడ్డి, పద్మశివయ్యగౌడ్, తుక్కుగుడ మున్సిపాలిటీతోపాటు వివిధ గ్రామల భక్తులు నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటలతో అధిక లాభాలు

## - జిల్లా ఉద్యానవన డిప్యూటి డైరెక్టర్ కె.నీరజగాంధీ - ఖర్జూర తోటలను పరిశీలన





కందుకూరు,మేజర్‌న్యూస్ ( మార్చి 23): రైతులు ఉద్యానవన పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని ఉద్యావన, పట్టుపరిశ్రమ శాఖ జిల్లా డిప్యూటి డైరెక్టర్ కె.నీరజ గాంధీ తెలిపారు.శనివారం కందుకూరు మండల పరిధిలోని సరస్వతిగూడ గ్రామంలోని శ్రీనివాస్ రెడ్డి ఖర్జూర,మల్బరి తోటలను ఉద్యావన శాఖ ఏడి సంజయ్ కుమార్, మండల అధికారి సౌమ్యతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఉద్యావన డైరెక్టర్ మాట్లాడుతూ... ఉద్యాన తోటలలో పాటించవలసిన మెళుకవలు, యాజమాన్య పద్దతులను వివరించారు. ప్రభుత్వం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సబ్సిడిపై పలుపథకాలు ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. ఖర్జూర,మల్బరీ వంటి వినూత్న పంటలను పండించడం ద్వారా రైతులకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు.

# విప్లవం వర్ధిల్లాలి

**-ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్**

**-లాలా లజపతిరాయ్ హత్య... జీర్ణించుకోలేకపోయాం**

**-యాచారంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి**

**-చింతుల్ల గ్రామంలో 12 మందితో డివైఎఫ్ఐ కమిటీ ఏకగ్రీవం**

యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 23): విప్లవం వర్ధిల్లాలి అనే నినాదంతో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భగత్ సింగ్. రాజ గురువు. సుఖదేవ్ పోరాడిన యోధులను స్మరించుకున్నారు. శనివారం అనంతరం... యాచారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులు పెరుమండ్ల అంజయ్య. పెండ్యాల బ్రహ్మయ్య. ఎంజీ వినోద్ కుమార్. ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి విప్లవ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేతలు మాట్లాడుతూ యావత్ భారతదేశానికి భగత్ సింగ్ లాంటి యోధుడు ఆదర్శంగా నిలిచారు. లాలాలచపతి రాయ్ ను బ్రిటిష్ పోలీస్ అధికారి సాండర్స్ హత్య చేయడం భరించలేకపోయారు. భగత్ సింగ్. రాజగురువు .సుఖదేవ్. ఆ పోలీస్ అధికారిని కాల్చి చంపారు. ఆ నేపథ్యంలోని 1931 వ సంవత్సరంలో మార్చి 23న ఢిల్లీలో ఎర్ర కాంతులు చల్లి ప్రజలను చైతన్యపరిచారు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాలు పెద్ద ఎత్తున చేశారు.





పార్లమెంటులో పొగ బాంబు కూడా విసిరారు. భారతదేశంలో వీరు చేసిన ఆందోళన ప్రతి ఒక్కరికి తెలిసేలా చేశారు. ఆ నేపథ్యంలోనే వీరి ముగ్గురిని అరెస్టు చేసి జైలుకు పంపి... 1931 మార్చి 23న ఉరి తీశారు. నేటి యువత యువకులు అలాంటి స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.మండల పరిధిలో చింతుల్ల లో డివైఎఫ్ఐ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శాఖ కార్యదర్శి గోపిక శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా మస్క్. రుపెందర్. కార్యదర్శిగా మస్కు భగత్ ఎంపిక చేశారు. కమిటీ సభ్యులుగా నరసింహ. రవీందర్. అనిల్. సదానంద్. యాదగిరి. భూషణ్. వంశీ. ధర్మ తేజ. అక్బర్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో . ఆలంపల్లి జంగయ్య. పాల్గొన్నారు.

# భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## -దేశం కోసం పిన్నవయసులోనే ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 23) : దేశ స్వాతంత్ర్యం కోసం పిన్నవయసులోనే ప్రాణత్యాగం చేసిన గొప్పవీరుడు భగత్‌సింగ్ అని బీజేపీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, నవయువ అసోసియేషన్ అధ్యక్షుడు సాయికుమార్ కొనియాడారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలోని భగత్‌సింగ్ నగర్ కాలనీ నవయువ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... భగత్‌సింగ్ బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, దేశ స్వాతంత్ర్యం కోసం అతిచిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరుడని కొనియాడారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల బలిదానం ఫలితంగా మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల గ్రామ కమిటీ అధ్యక్షులు బ్యాగరి శ్రీనివాస్, నవయువ యూత్ ఉపాధ్యక్షులు శివశంకర్, కృష్ణనాయక్, కోశాధికారి మల్లేష్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సభ్యులు రాజు, సత్యనారాయణ, వెంకటేష్, కుమార్, ముఖేష్ తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యాక్షులు దోకూరి ప్రభాకర్‌రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 23) : మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామానికి చెందిన కవటమ్ ఆనంద్ గత వారం రోజుల క్రితం ప్రమాదంలో గాయపడి మృతి చెందడం జరిగింది. ఆనంద్ మృతి విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వార తెలుసుకొన్న మండల కాంగ్రెస్ అధ్యాక్షులు దోకూరి ప్రభాకర్‌రెడ్డి శనివారం బాదిత కుటుంబాన్ని పరమార్శించి మృతుడు ఆనంద్ ఆత్మ శాంతిచాలని కోరుకుంటు బాదిత కుటుంబానికి తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఏ అజీజ్, వద్దే రాజు, నసిర్, చింతకాయల లక్ష్మణ్, యాదగిరి, స్వామి, రమేష్, గణేష్, వేణు, రాములు, జంగయ్య, తదితరులు పాల్గోన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 23) : కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యద ర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణీ తీవ్రంగా ఖండించారు. స్వచ్ఛందంగా పని చేసే సంస్థలై ఈడీ, ఐటీ, సీబీఐలను తమ జేబు సంస్థలు వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ గండిపేట్ మండల కన్వీనర్ జాజాల రుద్రకుమార్, ప్రవీణ్‌కుమార్, అనిల్, సునిల్‌చారి, రవి, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రోద్యమ నిప్పు కణిక, స్ఫూర్తి కిరణం భగత్‌సింగ్

## రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి జీ.సురేశ్‌కుమార్


భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి జీ.సురేశ్‌కుమార్ తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 23): స్వాతంత్రోద్యమ నిప్పు కణిక, స్ఫూర్తి కిరణం భగత్‌సింగ్ అని రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేశ్‌కుమార్ అన్నారు. శనివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఒకే రోజు ప్రాణాలర్పించారని, దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారని కొనియాడారు. 23 ఏళ్ల ప్రాయంలో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్‌సింగ్‌తో పాటు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు నాటి యువతలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారన్నారు. మతం పేరుతో ప్రజలను విడగొట్టి రాజకీయ అధికారాన్ని కొనసాగించాలని చూస్తున్న బీజేపీని గద్దె దింపడమే భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు అర్పించే నిజమైన నివాళి అవుతుందన్నారు. రెండో సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ మోదీ ప్రభుత్వం జాతీయ ఉద్యమంలో పాల్గొన్న నాయకుల జీవిత చరిత్ర పాఠ్యాంశాల నుంచి తొలగించటానికి కుట్ర చేస్తుందని, అందులో భాగంగానే కర్నాటక ప్రభుత్వం భగత్‌సింగ్ పాఠ్యాంశాన్ని తొలగించిందన్నారు. బ్రీటిషు సామ్రాజ్యవాదుల చేతిలో నుంచి పోరాడి సాధించుకున్న దేశ సంపద, అడవులు, నదులు, ప్రభుత్వ రంగ సంస్థలైన విమానాశ్రయాలు, ఎల్ఐసీ బీమా, రోడ్లు లాంటి వాటిని బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు అప్పగించిందని ఆరోపించారు. మూడోసారి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్‌ను తీసేస్తామని బహిరంగంగానే ప్రకటన చేయడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ముస్లింలకు తప్ప మిగతా వారికి మత ప్రాతిపాదికపై పౌరసత్వం ఇవ్వడానికి సీఏ చట్టాన్ని తెచ్చిందన్నారు. కులమత భావజాలలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో బీజేపీ అధికారంలో నుంచి గద్దె దింపేందుకు ప్రజలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాబ్యానాయక్, లోకేశ్, పాండ్యనాయక్, చందర్, తాక్రియ నాయక్, సంతోష్, సోమ్లా, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఈసీఐ ఆదేశాలను పాటించాలి

## తాండూర్ తహసిల్దార్ తారా సింగ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 23)ః తాండూర్ తహసిల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు (బి.ఎల్. ఓ) సోమవారం తాసిల్దార్ తారా సింగ్ ఎన్నికల కోడ్ గురించి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సీనియర్ సిటిజన్, 40% అంగవైకల్యం గల ఓటర్లకు హోం ఓటింగ్ అవకాశం ఉన్నందున సీనియర్ సిటిజన్ ఓటర్ల ఫారం 12(అ) దరఖాస్తులుబిఎల్ఓ లకు వారి ఇంటికి వెళ్లి వారికి తెలియపరచాలని పేర్కొన్నారు. ఓటర్ల ఇంటికి వెళ్లి బిఎల్వోలు ఇట్టి దరఖాస్తు ఫారాలను అందజేసి దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే యువతీ యువకులందరూ నూతన ఓటుకై ఫారం -6 ద్వారా నూతన ఓటుకై దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేయుటకు చివరి తేదీ ఏప్రిల్ 18, 2024 పొడిగించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్, గిర్ధావర్ బాల్ రాజ్ , రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది బి.ఎల్.ఓలు పాల్గొన్నారు.



# బీసీ సేన ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి


అంబేద్కర్ చౌరస్తాలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న బీసీ సేన నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 23): బీసీ సేన వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ కొడంగల్ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. శనివారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్న తనంలోనే భగత్‌సింగ్ నీళ్లలో గన్నులు నాటుతున్నానని చెప్పి దేశభక్తిని నిరూపించుకున్నారని కొనియాడారు. భగత్‌సింగ్ నినాదం పోరాడితే పోయేదేమి లేదు...బానిస సంకెళ్లు తప్ప ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ బ్రీటిషు అధికారులను గడగడలాడిస్తూ ఉద్యమంతో యువతను ఉగ్రూతలుగించిన వీరుడని గుర్తు చేశారు. 23 ఏళ్ల వయసులో స్వాతంత్ర్యం కోసం ఉరి కంబాన్ని లెక్కచేయకుండా తన ప్రాణాలను అర్పించారన్నారు. నేటి యువత, విద్యార్థులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తేజ, కృష్ణ, వీరేశం, సాయిలు, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూగంజి వీర హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పఠనం



వికారాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 23)ః బెంగళూరులో హనుమాన్ చాలీసా చదువుతున్న హిందూ బంధువుల పై జరిగిన దాడికి నిరసనగా హనుమాన్ చాలీసా చదివి నిరసన తెలిపామని మా శారద ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ గంజి వీర హనుమాన్ మందిరంలో వికారాబాద్ పట్టణం, మండల పరిధిలోని హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమాన్ చాలీసా చదివి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కొప్పుల రాజశేఖర్ మాట్లాడుతూ హిందూ బంధువులందరినీ జాగృత్త పరచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. హిందువులందరూ ఐకమత్యంతో ఏ సంఘటనైనను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. హిందువులపై జరిగిన దాడులకు తిరిగి ప్రతిదాడులు కూడా చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరిం చారు. ముస్లింలకు ఏ విధంగా అయితే స్వేచ్ఛగా త మ మతమును ఆచరించే హక్కు ఉందో హిందువుల కు కూడా స్వేచ్ఛగా తమ మతమును ఆచరించే హ క్కు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రకృతి ప్రశాంతంగా ఉండడం వలన ధ్యానానికి తోడ్పడు తుందని యోగశాస్త్రం చెప్తుందన్నారు. కానీ, ఇదే సమ యంలో మసీదుల నుండి పరిమితికి మించి లౌడ్ స్పీకర్ల నుండి శబ్దం వినబడుతుందన్నారు. ముస్లిం లు హిందువుల మనోభావాలను గౌరవించి మసీదుల నుండి వచ్చే శబ్దాలను నియంత్రించాలని కోరారు. సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్‌ను అందరూ పాటించాలనిడిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు జిల్లా అడ్మినిస్ట్రేషన్ కూడా లౌడ్ స్పీకర్ నుంచి వచ్చే శబ్ద కాలుష్యాన్ని వెంటనే నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. హిందూ సంఘాలు కలెక్టర్‌ను, ఎస్పీని కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వాలని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ సూచించారు.

# పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై బీఎల్‌వోలతో తహసీల్దార్ సమావేశం


బీఎల్‌వోలు, సూపర్‌వైజర్‌లతో మాట్లాడుతున్న తహసీల్దార్ బి.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 23): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొడంగల్ మండలంలోని బీఎల్‌వోలు, సూపర్‌వైజర్‌లతో తహసీల్దార్ బి.విజయ్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలు, 85 సంవత్సరాలు నిండిన వృద్ధులతో పాటు దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఫారమ్ 12 డీ గురించి అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని సూచించారు. సమావేశంలో డిప్యూటి తహసీల్దాద్ సురేశ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

# త్రివేణి సంగమేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు: ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల్, మేజర్‌న్యూస్ (మార్చి 23)ః మండల పరిధిలోని శనీత్రయోదశి సందర్భంగా సంగెంకుర్దు గ్రామ సమీపంలో మూడు నదులు ప్రవహిస్తున్న త్రివేణి సంగమేశ్వర దేవాలయంలో శనీశ్వర దేవాలయంలో పూజలు దోష నివారణ పూజలు నిర్వహించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. శనివారం శనీత్రయోదశి సందర్భంగా ఆలయ పండితుల సమక్షంలో ఆలయంలో వెలసిన త్రివేణి సంగమేశ్వర, శనీశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శనీఅనుగ్రహం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాలాల పిఎసిఎస్ చేర్మెన్ సురేందర్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చేర్మెన్ మురళి కృష్ణ గౌడ్, పట్లోళ్ల బాల్ రెడ్డి కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు

## ఎస్ఐ విఠల్ రెడ్డి వెల్లడి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 23)ః

కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రవంచ గ్రామ చివర్లోని వాగు సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసు సిబ్బంది అక్కడకు వెళ్లి చూడగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకోగా ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ విట్టల్ రెడ్డి పేర్కొన్నారు. వారి నుండి 11 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ఎలక్టోరల్ బాండ్లలో బిజెపి అవినీతిపై ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే కేజ్రీవాల్ అరెస్ట్

## కె. బాస్కర్, ఓరుగంటి యాదయ్య




తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి23) : ఎలక్ట్రోరల్ బాండ్లలో బిజెపి అవినీతి నుండి ప్రజల దృాఎష్టిని మళ్లించడం కోసమే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరియు ప్రతిపక్షాలపై కేంద్ర ఏజెన్సీలతో దాడులు చేయించడాన్నీ నిరసిస్తూ అఖిలభారత వామపక్ష పార్టీల కమిటీలు ఇచ్చిన పిలుపుమేరకు శనివారం తుర్కయంజాల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం, సీపీఐ ల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ కన్వీనర్ డి.కిషన్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కె.భాస్కర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం పెద్ద ఎత్తున కుట్ర చేస్తుందని అందులో భాగంగానే ప్రతిపక్ష పార్టీల నేతలను లక్ష్యంగా చేసుకొని కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి), కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ), ఆదాయ పన్ను విభాగం (ఐటి) ని దుర్వినియోగం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్ట్రోరల్ బాండ్ల నుంచి ప్రజల దృాఎష్టిని మల్లించేందు పథకం ప్రకారమే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్టు చేశారని తీవ్రంగా మండిపడ్డారు. అంతేకాకుండా లోక్ సభ ఎన్నికల ముందు బిజెపి వ్యూహాలు రాజకీయంగా ప్రతిపక్షాలను భయాందోళనకు గురిచేసి తమ గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. అరవింద్ కేజ్రీవాల్ తో పాటు దేశ వ్యాప్తంగా పలువురు ముఖ్యమైన నాయకులను అరెస్టు చేశారని, భూ కుంభకోణం పేరుతో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరేన్ ను, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల ముఖ్య నేతలపై కేంద్ర ఏజెన్సీల ద్వారా దాడి చేయించడం కూడా బిజెపి వ్యూహంలో భాగమేనని అన్నారు. కేవలం రాజకీయ ప్రత్యర్థుల మీద మాత్రమే దాడులు కాకుండా అన్ని రకాల విమర్శకుల పైన కేంద్ర ఏజెన్సీ సంస్థలు విరుచుకుపడుతున్నాయని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో ఓటమి భయంతోనే దాడులకు పాల్పడుతున్నారని, దేశంలో ఇండియా కూటమిని బలహీనపరిచే కుట్ర కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ నాయకులు ఎం.జె ప్రకాష్ కారత్, బి శంకర్, పి.జగన్, ఏం.సత్యనారాయణ, జె ఆశీర్వాదం, పి.శివకుమార్, గువ్వల.రాజు, సుందరమ్మ, ఐ.కృాఎష్ణ ఎన్.యాదగిరి, హనుమంత్ రెడ్డి, బీరప్ప, స్టాలిన్, చరణ్, తరంగ్, సిద్ధార్థ్, వంశీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఉద్యమస్ఫూర్తితో విద్యావిధానం 2020రద్దుకై పోరాడాలి

**- ప్రధాన కార్యదర్శి రాజేష్. నియోజకవర్గం ఇంచార్జి అల్లి దేవేందర్**

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 23) ః భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో నూతన విద్యావిధానం 2020 రద్దుకై పోరాడాలని పీ.డీ.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజేష్, సీపీఎం పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ అల్లి దేవేందర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా దేవేందర్, రాజేష్ మాట్లాడుతూ.... భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తి యూనివర్సిటీ విద్యార్థులకు ఆదర్శం కావాలని, కేంద్ర ప్రభుత్వం విద్యను మొత్తం కాషాయికరించే కుట్రలో భాగంగానే నూతన విద్యావిధానాన్ని తీసుకువచ్చారని, ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో సిలబస్‌లో స్వాతంత్ర్య సమయోధుల చరిత్రను తొలగించాలని, అదేవిధంగా శాస్త్రీయంగా ఉన్నటువంటి పాఠ్యాంశాలను తొలగించి అశాస్త్రీయమైన పాఠ్యాంశాలను పుస్తకాలో చేరుతున్నారన్నారు. భగత్‌సింగ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని అదేవిధంగా నూతన జాతీయ విద్యావిధానం 2020రద్దు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు బొజ్జి శ్రీకాంత్, న్యాలట ఆశోక్, కిరణ్, నర్సింలు తదితరులు ఉన్నారు.



# దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన వీరులు - శ్రీరామ కాలనీలో భగత్ సింగ్ వర్ధంతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్23):దేశం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన మహావీరులు భగత్ సింగ్,రాజు గురు, సుఖదేవులు అని అన్నారు జల్ పల్లి బీజేవైఎం నాయకులు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ పెబ్బేటి నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ వర్ధంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా కోటి విద్యాలయ చైర్మన్ దామోదర్ సచిన్ సోనీ,మాజీ సైనికుడు కాట్రగడ్డ వాసు బాబు,రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడ హరికృష్ణ,సిరిగని సాయికుమార్,నవీన్ గౌడ్, భరత్,రాజేందర్ పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. బ్రిటిష్ వలసవాద సామ్రాజ్యానికి వ్యతిరేకంగా చాలామంది భారతీయ వీరులు తమ ప్రాణాలను త్యాగం చేసి దేశానికి విముక్తి కలిగించారన్నారు. దేశ స్వతంత్రం కోసం భగత్ సింగ్, రాజు గురు,సుఖదేవులు యవ్వన దశలోని భారత ప్రజల కోసం తెల్ల దొరలపై తిరుగుబడి,తమ ప్రాణాలను సైతం తృణపాయంగా ఉరికంబానికి వేలాడిన గొప్ప త్యాగమూర్తులని కొనియాడారు. ఇప్పుడున్న భారత దేశంలో ప్రతి యువకుడు భగత్ సింగ్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

# ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీర కిషోర్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లు

**సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు ఓరుగంటి యాదయ్య**

తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 23) : భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం తుర్కయంజాల్ చౌరస్తాలో అఖిల భారత విద్యార్థి సమైక్య ( ) ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యదర్శి శ్రీకాంత్ అధ్యక్షన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు ఓరుగంటి యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీర కిషోర్లు భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ లని, వారి ఆశయాలను సాధిస్తామని అన్నారు. భగత్ సింగ్ జైల్ జీవితంలో నిత్యం పుస్తక పఠన చేసే వారని, మహాత్మా గాంధీ క్షమాభిక్ష ద్వారా ఉరికంబాన్ని రద్దు చేస్తానని చెప్పిన నవ్వుతూ తన ప్రాణాలను వదిలేసాడన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అలాంటి విప్లవ నాయకుల చరిత్రను వక్రీకరిస్తుందని భగత్ సింగ్ కు కూడా కాషాయ కండువా కప్పుతున్నారని వారు ఎద్దేవా చేశారు. ఆర్ఎస్ఎస్, బిజెపి దేశాన్ని విచ్చినకర పరిస్థితికి తీసుకువచ్చారని, రోజురోజుకు అవినీతిని తీవ్రతరం చేస్తున్నారని వారు తెలిపారు. అనంతరం అఖిల భారత విద్యార్థి సమైక్య () రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం 23 ఏళ్లకే తన ప్రాణాల్ని సైతం వదిలేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ ల వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని అన్నారు. భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలని, నిరుద్యోగ యువత కోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ఏర్పాటు చేయాలని, భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రంగా భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు కాటంరాజు గౌడ్, జంగయ్య, శేఖర్, చెక్క యాదగిరి, మహిళా సంఘం నాయకులు సుందరమ్మ, విజయ,సీపీఐ నాయకులు గువ్వల రాజు, శ్రీను గౌడ్, ఎలుక నర్సింహ, శివ ప్రసాద్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.



# వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానము




తకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 23) : మండల పరిదిలోని దేవుని పడకల్ గ్రామంలో ఈ నెల 24వ తారీకు నుండి ప్రారంభం కానున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా షాద్‌నగర్ ఏసిపి రంగస్వామికి దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, గ్రామస్తులు కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేశారు. అదేవిధంగా ఆమన్‌గల్లు సిఐ ప్రమోద్ కుమార్, తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్‌కు ఆహ్వాన పత్రిక అందేయడం జరిగిందని మాజీ సర్పంచ్ శ్రీశైలం తెలిపారు. నేటి నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారిగా తరలిరానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరినట్లు శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# నరసింహ స్వామి దేవాలయంలో పంచలోహ విగ్రహాలు మాయం





ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 23): గుర్తుతెలియని వ్యక్తులు పంచలోహ విగ్రహాలను దొంగిలించిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పోచారం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్ర చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి తాళం తీసి అందులో ప్రతిష్టించిన పంచలోహ విగ్రహాలను దొంగిలించడంతో గ్రామస్తులందరూ ఆందోళన చెందారు. ఈ విషయం తెలియడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి ఇబ్రహీంపట్నం ఏసిపి కె పీటర్ వాట్సాల రాజు ఆధ్వర్యంలో పోలీసు బృాఎందం పర్యటించి దొంగతనం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ పోచారం గ్రామ సమీపంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పంచలోహ విగ్రహాలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించడం వాస్తవమే కానీ దేవాలయం తాళం తీసి దొంగతనం చేయడం వల్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. తక్షణమే క్రూజ్ టీమ్ సహాయంతో త్వరలో దొంగలను పట్టుకుంటామన్నారు. ఆలయ చైర్మన్ కృాఎష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. సీఐ సత్యనారాయణ, ఎస్సై మారయ్య, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ మహిళా అధ్యక్షురాలిగా బీ.సువర్ణ నియామకం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 23) : తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా బీ.సువర్ణను ప్రకటించారు. అంతేకాకుండా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మైనార్టీ అధ్యక్షులు అయుబ్‌ఖాన్‌ను నియమించారు. ఈ మేరకు నియామక పత్రాలను వారికి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అందజేశారు. అనంతరం జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టింకురెడ్డి, అద్నాన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత జిల్లాయే లక్ష్యం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.టి.రఘు నాథ స్వామి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి,23):క్షయ వ్యాధి రహిత జిల్లా లక్ష్యంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్:టి.రఘు నాథ స్వామి పిలుపునిచ్చారు. ఈనెల 24న, ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సం పురస్కరించుకుని శని వారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో జిల్లాలోని కూకట్ పల్లి జోన్(జిహెచ్ఎంసి) పరిధి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.రాంకుమార్ తో కలిసి ఆయన హెచ్ఎంటి హిల్స్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.అంతకు ముందు భారీ ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రఘు నాథ స్వామి మాట్లాడుతూ... క్షయవ్యాధిపై ప్రజలు అవగాహన పొందాలని సూచించారు. పొగాకు ఉత్పత్తుల వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. వాటికి ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. రెండు వారాలకు మించి జ్వరం,తీవ్రమైన దగ్గు,బరువు తగ్గడం వంటి రుగ్మతలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు పొందాలని సూచించారు. 1882లో డాక్టర్. రాబర్ట్ కోచ్ క్షయకి కారణమయ్యే బాక్టీరియాను కనుగొన్నట్లు పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ప్రపంచ టీబీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ వ్యాధికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఇది ఒక ప్రధాన పురోగతి & ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 2023 యొక్క థీమ్ YES WE CAN END TB అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చెప్పారు.

ప్రపంచ వ్యాప్తంగా రోజుకు 3500 మరణాలు ...డిఎం హెచ్ఓ డా. రాం కుమార్:...జోనల్ ఆరోగ్య శాఖ అధికారి డా.రాం కుమార్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా రోజుకు 3500 మరణాలు సంభవిస్తున్నాయని, రోగనిర్ధారణ చేయని ప్రతి కేసు సంవత్సరానికి 10-15 మంది వ్యక్తులకు సోకే అవకాశం ఉందని, క్షయవ్యాధిని ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సమర్థవంతమైన చర్యలను అమలు చేస్తున్నారని, 1-2 వారాల పాటు నిరంతర దగ్గు ఉన్న వ్యక్తులను ఉచిత పరీక్ష చేయించుకోవడానికి మరియుఉచిత చికిత్స / పోషకాహార కిట్‌ల సదుపాయంతో పాటు, డిబిటి ప్రక్రియ పోషకాహార ప్రయోజనాల కోసం 500 వరకు రోగుల భారాన్ని తగ్గించేందుకు ప్రతి ఏఎన్ఎంలు మరియు ఆశలు ప్రోత్సహించాలని తెలిపారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో సవాళ్లతో కూడుకున్న పరిస్థితుల్లో, ప్రతిఒక్క సిబ్బంది ఎడతెగని కృషి మమ్మల్ని రాష్ట్రంలో అగ్రస్థానానికి చేర్చిందని పేర్కొన్నారు.. ఏ ఎన్ ఎంలు మరియు ఆశలు పోషించిన పాత్రలు క్షయవ్యాధి నిర్మూలనలో వారి ప్రాముఖ్యతను అని జిల్లా వైద్య అధికారి గుర్తు చేశారు .టిబి కి వ్యతిరేకంగా పోరాటంలో ఇప్పటికీ ఉన్న సవాళ్లను తెలుపుతూ 2025 నాటికి వ్యాధిని అంతం చేయడానికి అవగాహన మరియు చర్యను ప్రోత్సహించడానికి ఈ రోజును ఒక అవకాశంగా ఉపయోగించుకోవాలని తెలిపారు,

**టిబి రోగులకు పౌష్టి కాహారం కిట్ల పంపిణీ:**

అనంతరం జిల్లా అధికారులుటీబీ రోగులకు పౌష్టికాహార కిట్‌లను పంపిణీ చేసి, ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకు ఆర్థిక ప్రయోజనాలను అందజేస్తోందని, దీని కోసం వారు పౌష్టికాహారం తినేందుకు ఉపయోగించుకోవచ్చని, క్షయని అంత మొందించేందుకు కృషి చేస్తామని సిబ్బందికి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డా. నారాయణ రావు, డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ & హెల్త్ ఆఫీసర్ కీసర డివిజన్, డాక్టర్: ఆనంద్, డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ & హెల్త్ ఆఫీసర్ మల్కాజిగిరి డివిజన్, డా. సంధ్య రాణి జిల్లా టీబీ ప్రొగ్రమ్మె అధికారి,డా. సరస్వతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, డా. పద్మావతి, టిడి మినీ హబ్స్ జిల్లా ప్రోగ్రామ్ అధికారిణి,డాక్టర్. మనువ ప్వన్ ,వైద్య అధికారి,యు.పి.ఎచ్.సి ఎల్లమ్మబండ, డా. మమత, పి.ఎచ్.సి బాలానగర్డా. తీతసి, వైద్యాధికారిణి, యూ.పి.ఎచ్.సి జగద్గిరిగుట్ట డా. సౌమ్య, యూ.పి.ఎచ్.సి కూకట్పల్లి మోహన్, శ్రవణ్, మధురవాణి,శశి, రామ కృష్ణ, టీబీ వైద్య సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# కోరమండల్ కింగ్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ టెస్టులు



యాలాల్, మేజర్ న్యూస్ (మార్చి 23): మండల పరిధిలో అక్కంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ నారాయణ ఆధ్వర్యంలో కోరమండల్ కింగ్ సిమెంట్ కంపెనీ ద్వారా ల్యాబ్ టెక్నీషియన్ సుదర్శన్ షుగర్ ఉచిత రక్త పరీక్షలు షుగర్ టెస్టులు క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కంపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ నారాయణ మాట్లాడుతూ..

ప్రతి ఒక గ్రామంలో ఉచిత వివిధ రక్ష పరీక్షలు వయస్సు ప్రకారం18 ఏళ్ల యువతలో తిన్న తర్వాత చక్కెర స్థాయి 140 ఎంజి/డిఎల్ కానీ అది ఖాళీ కడుపుతో 99 ఎంజి/డిఎల్ వరకు ఉంటే అది సరైనది భావించాలన్నారు. మధుమేహం వచ్చే ప్రమాదం 40 ఏళ్ల తర్వాత ఎక్కువగా ఉంటుందన్నారు. అటువంటి పరిస్థితిలో చక్కెర స్థాయి ఖాళీ కడుపుతో 90 నుండి 130, తిన్న తర్వాత 140 నుండి 150 వరకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ వై అశోక్, మాజీ వార్డ్ సభ్యులు గ్రామ ఎంపీటీసీ కే.మణికమ్మ, మల్లప్ప, గ్రామ పంచాయతీ బృందం, బిఆర్ఎస్ కార్యకర్తలు రాములు, పకీరప్ప మహేందర్ (బాలు) రాములు, కొత్త వెంకటయ్య, వెన్నచెడ్ మల్లేశం, ఉస్కా లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో సాంకేతిక అవగాహన ఈవెంట్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 23):మండలంలోని వెంకటాపూర్‌లో గల అనురాగ్ యూనివర్సిటీకి చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం తాజా సాంకేతికతలపై సాంకేతిక అవగాహనను పెంపొందించడానికి అడ్వాన్స్డ్ కంప్యూటర్ పై విశిష్ట ఉపన్యాస శ్రేణి (డిఎల్ఎస్ఎసి 2024) నిర్వహిస్తోంది. మొదటి ఉపన్యాస శ్రేణి 2024 మార్చి 21 నుండి 23 వరకు మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈమూడు రోజులకు భారతీయ సర్వర్ల వ్యవస్థాపకుడు సీఈఓ డి. సాయి సతీష్ అతిథి వక్తగా వ్యవహరిస్తారు. మొత్తం 106 మంది విద్యార్థులు హైదరాబాద్లోని వివిధ సంస్థల నుండి ఈవెంట్ కోసం నమోదు చేసుకున్నారు. ప్రారంభోత్సవానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాలాజీ ఉట్ల, డీన్ ప్రొఫెసర్ వి. విజయ్కుమార్, స్పీకర్ సాయి సతీష్, కన్వీనర్ డాక్టర్ ఎ. మల్లికార్జునరెడ్డి, కో-కన్వీనర్లు మనోరంజన్ దాస్, పి. అర్చన, రాజేశ్వర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎస్ఐఆర్-ఐఐసిటితో అనురాగ్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 23): మండలంలోని వెంకటాపూర్‌లో గల అనురాగ్ యూనివర్సిటీ సిఎస్ఐఆర్-ఐఐసిటితో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, సీఈవో నీలిమ సూచన మేరకుసిఎస్ఐఆర్-ఐఐసిటితో అనురాగ్ యూనివర్సిటీ మధ్య ఎంఓయు కుదిరినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సిఎస్ఐఆర్ ఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, సిఎస్ఐఆర్ చీఫ్ సైంటిస్ట్ మరియు కిమ్స్ అధినేత డాక్టర్ రాజేంద్ర రెడ్డి, అనురాగ్ యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టర్ బాలాజీ ఉట్ల, రిజిస్ట్రార్, డా. వసుధ బక్షి, డీన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ, డాక్టర్. లిం గయ్య నాగరవు, సవితా బెల్వాల్, ప్రొఫెసర్ మరియు హెచ్ ఓ డి, రసాయన శాస్త్ర విభాగం అనురాగ్ విశ్వవిద్యాలయం మరియు ప్రఖ్యాత సిఎస్ఐఆర్ పరిశోధనా సంస్థ ఐఐసిటి మధ్య అవగాహన ఒప్పందం ఎంఓయు సంతకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఒప్పందంతో పరిశోధన మరియు అభివృద్ధిలో సహకార ప్రయత్నాలను ప్రోత్సహించడంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుందని, రెండు సంస్థల మధ్య భాగస్వామ్యాన్ని అధికారికం చేయడమే కాకుండా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి మరియు ఆవిష్కరణలను పెంపొందించడానికి వారి భాగస్వామ్య నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. అంతేకాకుండా, ఎంఓయు ఫ్యాకల్టీ సభ్యులు కోసం అవకాశాలను కూడా తెలుస్తుందని, అనురాగ్ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు ఐఐసిటి శాస్త్రవేత్తలతో సహకార పరిశోధన ప్రాజెక్టులలో నిమగ్నమైయె అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రయోగాత్మక అనుభవం వారి అకడమిక్ సాధనలను సుసంపన్నం చేయడమే కాకుండా వారి సంబంధిత రంగాలలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని వారికి అందిస్తుందన్నారు.

# భర్త రెండవ పెళ్లిని ఆపించండి

## పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసిన డాక్టర్

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చ్ 23) : భర్త మరో యువతిని పెండ్లి చేసుకుంటున్నాడని నిలదీసిన భార్య, కూతురు మామలపై దాడి చేసిన ఘటన పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్ పరిధి అన్నోజిగూడలో జరిగింది. పోచారం ఐటీసీ ఇన్ స్పెక్టర్ రాజువర్మ, బాధితురాలు శోభారాణి తెలిపిన వివరాలు... కరీంనగర్ కు చెందిన డెంటల్ డాక్టర్ శోభారాణి చౌహాన్ తో హనుకొండ లోని భవానీనగర్ కు చెందిన సందీప్ చౌహాన్ తో 2009లో వివాహం జరుగగా 2011లో కూతురు పుట్టింది. అప్పటి నుండి అధనపు కట్నం తీసుకురావాలని వేధిస్తుండటంతో రూ.50 లక్షల వరకు వివిధ రూపాలలో చెల్లించారు. అయిన ఇబ్బందులకు గురి చేయటంతో పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయయతీ నిర్వహించగా కలిసి ఉండాలని తీర్పు చెప్పారు. అయినా తీరుమారక పోగా ఇబ్బందులు మరింత పెరగటంతో కూతురు తో సహ కరీంనగర్ లోని తండ్రి వీరభద్రయ్య వద్ద ఉంటుంది. భర్త సందీప్ ఈ నెల 24న మరో యువతిని పెండ్లి చేసుకుంటున్నట్లు సమాచారం అందటంతో అన్నోజిగూడలో నివాసం ఉంటు ఓయో హెటల్ నిర్వహిస్తున్న సందీప్ చౌహాన్ ఇంటికి శుక్రవారం రాత్రి చేరుకున్నారు. ఇంటికి వచ్చిన భార్య, కూతురు, మామలపై దాడికి పాల్పడి అక్కడి నుండి పారిపోయాడు. చేసేది లేక పోచారం ఐటీసీ పోలీసులను అశ్రయించి ఫిర్యాదు చేశారు. తన భర్త రెండవ వెళ్లి చేసుకోకుండా ఆపాలని పోలీసులను వేడుకుంది. భాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# నాలుగు నెలల వేతనాలు ఇవ్వలేదని కార్మికుల ధర్నా

- అమౌంట్ రాగానే మొదట కార్మికులకే ఇస్తాను
- కార్యదర్శి శోభరాణి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 23): నాలుగు నెలల నుండి జీతాలు రాక కార్మికులు గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ ముందు ఆందోళన చేశారు. తమకు ప్రభుత్వం బకాయి పడ్డ నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాలు చెల్లించాలని అధికారులను కోరితే అకౌంట్లో డబ్బులు లేవని సమాధానం చెబుతున్నారని కార్మికులు వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు రావలసిన వేతనాలను చెల్లించి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. లక్ష్మాపూర్ కార్యదర్శి శోభ రాణిని వివరణ.. గ్రామ పంచాయతీకి రావాల్సిన ఆదాయం తక్కువగా ఉండడంతో కార్మికులకు పూర్తిస్థాయిలో చెల్లించకపోవడం వాస్తవమేనని, అతి త్వరలో 15 ఫైనాన్స్ కింద వచ్చే బకాయిలు రాగానే మొదట వారికి చెల్లిస్తామని, గ్రామపంచాయతీకి బకాయిలు రాగానే మొదట గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లిస్తానని కార్యదర్శి శోభ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆంజనేయులు, ఉప్పలయ్య, రఘురాములు, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నిరంకుశ వైఖరి .. విడనాడాలి

- ప్రతిపక్ష పార్టీలను భయపెట్టడం .. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం
- ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
- యాచారంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన

యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 23): దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యక్ష పార్టీల నాయకుల పై నిరంకశ వైఖరి విడనాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెరమండ్ల అంజయ్య మోడీపై మండిపడ్డారు. శనివారం యాచారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ... ఈడి. సిబిఐ సంస్థలు కేంద్రం చేతుల్లో ఉన్నాయని... తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ కవితను. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్టు చేయడం సిపిఎం నేతలు ఖండించారు. 10 స. లుగా లేని అరెస్టులు పార్లమెంటు ఎన్నికలు రాగానే ప్రతిపక్ష నేతలను భయపెట్టడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని మోడీపై హెచ్చరించారు. భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే బిజెపి మత రాజకీయాలు చేస్తుందన్నారు. దేశంలో మూడోసారి బిజెపి అధికారంలోకి



రావడం ఖాయమని... మోడీ .అమిత్ షా.. ఎన్నికలు రాగానే ఎందుకు భయప డుతున్నారని నేతలు ఎద్దేవ చేశారు. మోడీ పరిపాలనలో ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. ఓటమి భయమే జీనించుకోలేక దేశంలో ప్రతిపక్ష పార్టీల నేతలను ముఖ్యమంత్రిలను.. మంత్రులను టార్గెట్ చేసి కేసులలో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జైలలో మగ్గిన ... బిజెపిని ఓడించడం తప్పదని అన్నారు. అరెస్టులను వెనకకు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంల మండల కమిటీ సభ్యులు పి బ్రహ్మయ్య .ఏ జంగయ్య. ఎం శ్రీమన్నారాయణ. ఎం జె వినోద్ కుమార్. ఎం సురేష్ .రుపెందర్. బంటి తది తరులు పాల్గోన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 23): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. శనివారం కొడంగల్ మండలంలోని పెద్దనందిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మల్లేశం, సత్యనారాయణరెడ్డి, ఇందనూర్ మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ తదితరులు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మల్లేశం సీఎంకు బసవేశ్వర విగ్రహాన్ని అందించారు.

# మల్లు రవి గెలుపు నాగర్ కర్నూల్ అభివృద్ధికి మలుపు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 23 ) నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభివృఎద్ధికి మలుపు అని మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు వస్పుల జంగయ్య అన్నారు. శనివారం హైదరాబాద్ లో మాజీ ఎంపీ మంద జగన్నాథం నివాస గృ ఎహానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవితో కలిసి వచ్చారు. ఈ సందర్భం గా మల్లురవిని జగన్నాథం శాలువతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల వలే పనిచేసి మల్లురవిని అత్యంత భారీ మజారిటీతో గెలిపించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంతంలో ఎంపీగా మల్లురవి ఎన్నో సేవలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆయన సేవలు కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు చాలా అవసరమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఈ రెండు నెలలు కష్టపడి మల్లురవిని భారీ మెజారిటీతో గెలిపించుకొని ఈ ప్రాంత అభివృఎద్ధికి పాటుపడాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీటిలో ఐదు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందని ఒకే ఒక గ్యారెంటీ మిగిలి ఉందన్నారు.. అది కూడా ఎన్నికల నియమావళి కారణంగా వాయిదా పడిందని ఎన్నికల అనంతరం ఆ హామీ కూడా త్వరలోనే నెరవేరుస్తారని జంగయ్య తెలిపా రు. అదే విధంగా రేవంత్ రెడ్డి సారథ్యంలోని ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను చూసి ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరుతున్నారని జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జక్కు అనంతరెడ్డి. సుధార్. మీట్టు టైటస్. శ్రీనాథ్. ప్రవీణ్. శ్రీనివాస్. రమేష్ రెడ్డి. పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రూ.6,54,660 స్వాధీనం : పరిగి పోలీసులు



పరిగి లో పోలీసుల తనిఖీలో స్వాధీనం చేసుకున్న డబ్బు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 22)ః ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పరిగి పట్టణంలో కోర్టు చౌరస్తాలో పరిగి ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా టీస్ 12 యుడి 2647 నెంబర్ వాహనంలో (హీరా మసాలా ) రూ .6,54,660 లభించగా వాటిని స్వాధీనం చేసుకుని జిల్లా ట్రెజరీ లో డిపాజిట్ చేయనున్నట్లు పరిగి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పరిగి ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ...ఎన్నికల కోడ్ నిబంధన ఉన్నందున ప్రజలు రూ.50.000 లకు మించి రవాణా చేయకూడదని సూచించారు. ఎక్కువ మొత్తంలో డబ్బు తీసుకెళ్లినట్లు అయితే వాటికి సంబంధించి ఆధారాలు పక్కగా ఉండాలని పేర్కొన్నారు.

## రైల్వే,బస్ స్టేషన్‌లలో తనీఖీలు చేసిన బాంబ్ స్క్వాడ్ బృందం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి23)ః జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో లోక్ సభ ఎన్నికల దృశ్య శనివారం జిల్లా బిడి టీం అధికారులు వికారాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ మరియి బస్ స్టేషన్ లలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు.జిల్లాలో ఎక్కడైనా మత్తు పదార్ధాలు, పేలుడు పదార్ధాలు రవాణా జరుగుతున్నట్లు అనుమానం ఉన్న లేదా డంప్‌లు కల్గి ఉన్నట్లు అనుమానం ఉన్న వెంటనే తమ పరిధిలోని పోలీస్ అధికారులకు గాని డైల్ 100 గాని కాల్ చేసి తెలియజేయాలని ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.



వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో తనీఖీలు చేస్తున్న పోలీసులు.

## రైల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాదీనం



మద్యంను స్వాదీనం చేసుకున్న పోలీస్‌లు

వికారాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 23)ః రైల్లో అక్రమంగా తరలిస్తున్న మధ్యంను రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన వికారాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆర్పేశ్రీప్ సీఐ రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాల ప్ర కారం.... లోక్ సభ ఎన్నికల్లో భాగంగా శనివారం రాత్రి జీఆర్పీ, ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్, ఆర్పీఎఫ్ సంయుక్తగా నిర్వహించగా అర్ధరాత్రి దాటాక గోవా నుంచి జైసిద్ వెళుతున్న వాస్కోడిగామా ఎక్స్ప్రెస్ రైల్లో తనిఖీ చేయగా, రెండు బస్తాల్లో (బ్యాగులు) అక్రమంగా తరలిస్తున్న 25 మధ్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ బస్తాలు ఎవరివనేది విచారణ చేయగా, ఎవరూ ముందుకు రాలేదు. పోలీసులను గమనించిన వారు మధ్యం సీసాలను వదిలేసి తప్పించుకు న్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు

## ఓవర్ లోడ్ టిప్పర్‌లకు 25 వేల జరిమాన

### ఎస్ఐ విట్టల్ రెడ్డి వెల్లడి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 23)ః గత 20 రోజుల నుండి కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధి నుండి అధిక లోడు వాహనాలను తనిఖీ చేస్తుండగా వాటి లారీ యజమానులు పట్టించుకోకపోవడంతో శనివారం పోలీస్ స్టేషన్ సమీపంలో లారీలను ఆపి తనిఖీ చేయగా ఓవర్ లోడ్ ఉండడంతో ఆర్టీవో ఆదేశాల అనుసారంగా రెండు టిప్పర్‌లకు 25 వేల రూపాయల చొప్పున జరిమానా విధించడం జరిగిందని ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపారు. వాహనదారులకు పలుమార్లు సూచనలు చేసిన పట్టించు కోకపోవడంతో అధిక లోడు వేసుకొని వెళ్లడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని వాహనదారులు లారీకి తగ్గట్టుగా లోడు వేసుకోవాలని సూచించారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సెక్టాల్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్



పోలీంగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారులు

కొందుర్గు, మేజర్ న్యూస్ (మార్చి23): కొందుర్గు మండల పరిధిలోని మహదేవ్‌పూర్ బైరమ్‌పల్లి, ఉత్తరాస్‌పల్లి, టేకులపల్లి, ముట్పూర్ గ్రామాలలో శనివారం సెక్టాల్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్ ఎన్నికల పోలీంగ్ కేంద్రాలను సందర్శించారు. పోలీంగ్ కేంద్రాలలో మౌళిక వసతులు విద్యుత్, త్రాగునీటి సమస్యలను తలేత్తకుంగా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండే విదంగా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ కుమార్, ఎంపిఓ లాలయ్య, ఆర్ఐ శివకుమార్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.